RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి03 పేజీలు08 మంగళవారం 17 జూన్ 2025

# తగ్గేదేలే

## 30 సార్లైనా వస్తా



మన సాక్షి గొంతుక డెస్క్ ఈ కారు రేసుల కేసులో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సోమవారం ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విచారణకు వెళ్లే మ్నొందు బీఆర్ఎస్ ఆఫీస్ ముందు మీడియాతో మాట్లాడిన కేటీఆర్%ౌ% విచారణలంటే తనకేమీ భయం లేదని, తమపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.ఇప్పటిదాకా 3 నోటీసులు ఇచ్చారని, తాను ఓ సారి విచారణకు హాజరయ్యానన్న కేటీఆర్%ౌ% ఇంకా 30 నోటీసులు ఇచ్చినా తాను విచారణకు హాజరవుతానని పేర్కొన్నారు.

# అందరినీ జైల్లో పెట్టి ఉంటే.. మనం ఓడిపోయే వాళ్లమా



మన సాక్షి గొంతుక డెస్క్ జగన్, వైసీపీ నేతలను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు. 2019లో వివేకా హత్య కేసులో నన్నే మోసం చేశారు అంటూ పరోక్షంగా జగన్ పై విరుచుకుపడ్డారు చంద్రబాబు. ఆ రోజే అందరినీ జైల్లో పెట్టి ఉంటే.. మనం ఓడిపోయే వాళ్లమా? అని కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు అన్నారు."తమాషా కాదు రాజకీయం అంటే. మోసాలు చేసి, నేరాలు చేసి ఎదుటి వాళ్ల మీద వేయడం కాదు. నన్నే మోసం చేశారు, మీరు చూశారు. నేనే ముఖ్యమంత్రి. ఎన్నికల సమయం. 2019. తెల్లవారితే బాబాయ్ లేచిపోయాడు. బాబాయ్ కి గుండెపోటు అని చెప్పారు. అది చూసి నేను కూడా నమ్మేశాను. నిజానికి నేను ఎప్పుడూ నమ్మను.కోడికత్తి డ్రామా వేసిన వాడికి నరకం చూపించాడు. ఇంకా చూపిస్తున్నాడు. ఇక గులకరాయి. మొన్న ఇంటి దగ్గర అగ్ని ప్రమాదం అన్నారు. ఇలా ఎన్నో నాటకాలు ఆడారు" అంటూ జగన్ పై ధ్వజమెత్తారు చంద్రబాబు.

# యుద్ధాలు చేసుకునే యుగం కాదు..



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేసారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమని తెలిపారు. ఈ అవార్డును ఇరుదేశాల మధ్య స్నేహానికి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు.ప్రస్తుతం పశ్చిమాసియా, యూరప్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కూడా ఆయన స్పందించారు. " పశ్చిమాసియా, యూరప్‌లో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులపై మేము ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఇది యుద్ధాలు చేసుకొనే యుగం కాదని మేము విశ్వసిస్తున్నామని" పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్, ఇరాన్ అలాగే రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధ వాతావరణంభారత్-సైప్రస్ మధ్య ఉన్న భాగస్వామ్యం భవిష్యత్తులో కొత్త శిఖరాలను చేరుకుంటుందని మోదీ అన్నారు.

# కుల, జనగణన.. ఇక డిజిటల్



మన సాక్షి గొంతుక డెస్క్ తొలిసారి పూర్తిగా డిజిటల్ పద్ధతిలో, ట్యాబ్లెట్‌ల సహాయంతో నిర్వహించనున్నారు. 2021లో జరగాల్సిన జన గణన కరోనా కారణంగా వాయిదా పడింది. తుదకు 2025 నుంచి 2027 మధ్య దేశవ్యాప్తంగా ఈ గణన ప్రక్రియను పూర్తిచేయనున్నట్లు కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది.కేంద్ర హోంశాఖ జారీ చేసిన గెజిట్ ప్రకారం, ఈ గణన రెండు దశల్లో జరగనుంది. 16వ జనగణన ఏర్పాట్లపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా జూన్ 15న సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా సమర్థవంతంగా గణన చేపట్టేందుకు అవసరమైన సాంకేతిక, మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయా అనే అంశాలపై చర్చించారు.

# ఉక్కు సంకల్పంతో వ్యవసాయాన్ని పండగ చేస్తున్నాం



మన సాక్షి గొంతుక డెస్క్ రైతును రాజుగా చేయడమే కాదు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు ఉక్కు సంకల్పాన్ని తీసుకున్నాం. రైతును పట్టించుకోని వారు రాష్ట్రంలో, దేశంలో నాయకులు ఏ పదవి చేపట్టాలన్నా రైతుల అండ ఉండాలని అన్నారు. 10 ఏళ్లు తెలంగాణను పాలించి రైతుల పేరుతో వీధి నాటకాలు ఆడుతున్నారు.రైతులను నట్టేట ముంచిన వారు తమపై బురద జల్లుతున్నారని అన్నారు. 2014లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ఎగ్గొట్టి రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తాము రైతులకు రుణమాఫీ అందజేశామని తెలిపారు. రూ.9 వేల కోట్లను రైతుల అందరి అకౌంట్లలో నిధులు జమ చేస్తామని అన్నారు.

# హరీష్ రావుకు అస్వస్థత



మన సాక్షి గొంతుక డెస్క్ మాజీ మంత్రి హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యం కారణంగా బేగంపేట సన్ షైన్ కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. వైరల్ ఫీవర్ వలన ఆయన ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం.కేటీఆర్ ఏసీబీ విచారణ నేపథ్యంలో హరీష్ ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలంగాణ భవన్‌లోనే ఉన్నారు. అక్కడే అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్వర్ ముదిరాజ్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 16 హైదరాబాద్ కేంద్ర మంత్రి భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత జి కిషన్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నిజాంపేట్ అధ్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటువంటి జన్మదిన కార్యక్రమాలు ముందు ఎన్నో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి సేవలు అందించి తెలంగాణ రాష్ట్రంలో అధికారమే ధ్యేయంగా బిజెపి జెండా ఎగిరేసే విధంగా ప్రతి ఒక్కరూ ఐక్యతతో అందరూ కలిసి భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మాకు జైలు కేసులు కొత్త కాదు ఎన్నిసార్లు అయిన జైలుకెళ్లాం... కేటీఆర్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ హైదరాబాద్ భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బంజర హిల్స్ లోని ఎసిబి కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు. ఈ ఫార్ములా కేసులో ఆయన రెండోసారి విచారణకు హాజరయ్యారు ఈ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు కేటీఆర్ వాహనం మినహా ఇతరులను కార్యకర్తలను నాయకులను అనుమతించలేదు. కార్యాలయానికి వెళ్లే మార్గంలో పోలీసులు బారికేడ్లు భారీగా ఏర్పాటు చేశారు. కాగా కేటీఆర్ విచారణకు వెళ్లే దశలో తెలంగాణ భవన్ వద్ద పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు బిఆర్ఎస్ భవన్ కు చేరుకున్నారు. అక్కడి నుండి ఏసీబీ విచారణకు కేటీఆర్ తో సహా ర్యాలీగా కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏసీబీ కార్యాలయం తెలంగాణ భవన్ పరిసరాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విచారణకు వెళ్లే ముందు మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ మాకు జైలు కేసులు కొత్తేమి కాదని గతంలో తెలంగాణ ఉద్యమంలో చాలా సార్లు జైలుకు వెళ్ళామని ఆయన అన్నారు. ఒకసారి కాదు వందసార్లు అయినా జైలుకు పోతామని ఒక్క కేసు కాదు ఇంకా వంద కేసులు పెట్టిన మేము ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు చట్టం మీద గౌరవం ఉంది కాబట్టి ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని ఆయన అన్నారు. మూడుసార్లు కాదు ముప్పై సార్లు పిలిస్తే వస్తామని కేటీఆర్ అన్నారు.

## ఫోన్ టాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 16 హైదరాబాద్ గత బిఆర్ఎస్ సర్కార్ హయాంలో జరిగిన ఫోన్ టాపింగ్ కేసులో సాక్షిగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీబీ ఎదుట వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 ఎన్నికల సమయంలో తన ఫోన్లు టాప్ చేసిన అంశంపై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అప్పట్లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో పోలీసుల వినతి మేరకు మంగళవారం విచారణకు హాజరుకానున్నారు. మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డ్ చేసి మిగతా సాక్షులను విచారించన్నట్లు అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో కాంగ్రెస్ నుండి అజారుద్దీన్ కుమారుడు అసదుద్దీన్...?



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 16 హైదరాబాద్ మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ నుండి కొత్త వారసత్వ రాజకీయాలపై చర్చ మొదలైంది. మాజీ క్రికెటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అజారుద్దీన్ కుమారుడు అసదుద్దీన్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నుంచి అజారుద్దీన్ కు సంపూర్ణ మద్దతు ఉందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ముస్లిం మైనారిటీ ఓట్లు అధిక సంఖ్యలో ఉండడంతో అసదుద్దీన్ కు టికెట్ ,కేటాయించనున్నట్లు పార్టీలో ఒక చర్చ నడుస్తుంది. భారతీయ రాష్ట్ర సమితి నుండి మాగంటి గోపీనాథ్ సతీమణికి టికెట్ ఇస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో సానుభూతితో సులువుగా గెలుపు పొందవచ్చని బిఆర్ఎస్ పార్టీ ఆశిస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బలమైన నాయకుడిని దింపి జూబ్లీహిల్స్ నియోజకవర్గం కైవసం చేసుకోవాలని పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు లో సాక్షిగా సరితమ్మ



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 16(మనస్సాక్షి గొంతుక)ఫోన్ ట్యాపింగ్ కేసులో రేపు మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ వద్ద సాక్షిగా తన వాంగ్మూలం ఇవ్వనున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ.నవంబర్ 2023 ఎన్నికల సమయంలో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన సరితమ్మ ఫోన్ ను అప్పటి ప్రభుత్వం ట్యాపింగ్ చేసింది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న సరిత తిరుపతయ్య ను జూబ్లీహిల్స్ ఏసీపీ వద్ద సాక్షిగా పాల్గొనాలని కోరిన జూబ్లీహిల్స్ ఏసీపీ.పోలీసుల సూచన మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో రేపు ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ వద్ద తన వాంగ్మూలం ఇవ్వనున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ.జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయం

## మానవత్వం చాటుకున్న పసుపులేటి సరస్వతమ్మ ట్రస్ట్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 16 రాజంపేట యానాధికాలనీలో లో నివసిస్తున్న డొంక రవణమ్మ (35) రవణమ్మకి పూట గడవడం కష్టంగా ఉంది రవణమ్మకి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు కేశవ లక్ష్మీదేవి తన తండ్రి కొద్దీ నెలల క్రితం కరెంటు షాక్ తో చనిపోవడం జరిగినది అప్పటి నుండి వారికీ తోడు నీడ లేరు రవణమ్మ కూలీ పనికి వెళ్తు పిల్లన్ని పోషిస్తుంది ఆమె కష్టాన్ని చూసి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ సోమవారం నాడు పవన్ కుమార్ అభిమానులు యానాధికాలనీ రవణమ్మ కి ఒక నెల సరిపడా సరుకులు వితరణ చేశారు రవణమ్మ మాట్లాడుతూ పసుపులేటి బ్రహ్మయ్య గారు అంటే రాజంపేట ప్రజలకి తెలియని వ్యక్తి లేరు రాజంపేట ఇంత అభివృద్ధి చెందింది అంటే ఒక పసుపులేటి బ్రహ్మయ్య గారే అభివృద్ధి చేసినది తండ్రి బాటలో తనయుడు కూడా అదే బాటలో నడుస్తూ రాజంపేట ప్రజలకి ఒక ఇంటి పెద్ద కొడుకుగా అందరికీ అందుబాటులో ఉంటున్నాడు ఎవరికి ఏ కష్టం వచ్చినా పసుపులేటి బ్రహ్మయ్య గారి ఇంటి తలుపు తట్టుతారు రవణమ్మ మాటలతో తెలియజేశారు ఈ కార్యక్రమం లో రంగప్రసాద్ పసుపులేటి నాగరాజు పసుపులేటి నాగేంద్ర పసుపులేటి వెంకటరమణ పసుపులేటి విశ్వనాథ్ చిన్న వీరయ్య శామీర్ బాషా పసుపులేటి వినోద్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి గారిని కలిసిన జోగులాంబ గద్వాల జిల్లా ముదిరాజ్ నాయకులు

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 16 (మన సాక్షి గొంతుక)




హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్ లో పశుసంవర్ధక,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా .డా.వాకిటి శ్రీహరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు,గద్వాల్ తాలూకా అధ్యక్షులు %చీ=% జగదీష్,గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు,చాపల చిన్న.

## జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం కలుగొట్ల గ్రామంలో

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 16 (మన సాక్షి గొంతిక)

మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గార్ల విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ,మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరై ఘనంగా విగ్రహావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, ఎమ్మార్పీఎస్ జాతీయ,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా ఏటూరి నాగారం పేద గిరిజనులపై దాడి

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి



ములుగు జిల్లా ఏటూరి నాగారం మండలంలో పేద గిరిజనుల పైన జరిగిన దాడిని ఖండించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ములుగు జిల్లా ఏటూరి నాగారం మండలంలో పేద గిరిజనుల గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు ఎన్నో ఏళ్లుగా అక్కడే నివాసం ఉంటూ అడవి నమ్ముకుని జీవిస్తున్న పేద గిరిజనులపై ఈ దాడి హేమమైన చర్యగా భావించారు జెసిబి లతో గుడిసెలను కూల్చివేస్తూ పేద గిరిజనుల బతుకును చెల్లా చేదురు చేసారన్నారు కెసిఆర్ గారి నాయకత్వంలో పేదల కళ్ళలో ఆనందాన్ని చూస్తే రేవంత్ సర్కారులో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో పేదల కళ్ళలో కన్నీళ్లు కనిపిస్తున్నాయన్నారు నిరంతరం గిరిజనుల గురించి మాట్లాడే సీతక్క ఈ ఘటనపై వెంటనే స్పందించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలకు రెడ్ కార్పేట్ పరిచి పేదలను మాత్రం పూర్తిగా విస్మరించారన్నారు పేద గిరిజనుల పై దాడి అంటే ప్రజాస్వామ్యం మీద దాడి అని అభివర్ణించారు ఇప్పటికైనా పేద గిరిజనుల అందరికీ ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మించే దిశగా చర్యలు చేపట్టి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు

## సంస్థ ప్రారంభ సందర్భంగా రక్తదానం కార్యక్రమం

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయ భాస్కర్ జూన్ 16 (మన సాక్షి గొంతుక %ఖ)



వీజు4ఖ ాతీస్త్రుఅఅఓ్ఞఅశీఅ% ప్రారంభోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షుడు బైరెడ్డి మధుసూదన్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి, ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ సంస్థ లక్ష్యం అన్ని రంగాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ వంటి విభాగాల్లో వారికి మార్గనిర్దేశనం చేసి అభివృద్ధి పట్ల కృషి చేయడమే.ఉపాధ్యక్షుడు బైరెడ్డి మధుసూదన్ రెడ్డి కూడా మాట్లాడుతూ:మన సమాజ అభివృద్ధికి యువత ముందుండాలి. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు అందరూ భాగస్వాములవ్వాలి.సంస్థ సభ్యులు, యువత, వాలంటీర్లు ఈ సేవా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. %వీజు4ఖ% సంస్థ భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు నిష్పక్షపాతంగా అందాలి.. కలెక్టర్ హరి చందన..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్




మన సాక్షి గొంతుక జూన్ 16 హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు నిష్పక్షపాతంగా అందేలా చూడాలని అధికారులకు కలెక్టర్ హరి చందన ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా హైదరాబాద్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆమె సోమవారం కలెక్టరేట్ లో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమస్యలు ఏదైనా ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ హరి చందన అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుంగ్-ఫు కరాటే పోటీల్లో గ్రామీణ విద్యార్థుల ప్రతిభ

టాటా రత్న కప్‌లో న్యూ పవర్ కుంగ్-ఫు విద్యార్థుల హవా
షాద్ నగర్. జూన్ 16(మన సాక్షి గొంతుక)షాద్‌నగర్

న్యూ పవర్ కుంగ్-ఫు అకాడమీకి చెందిన గ్రామీణ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారు. కోచ్ మాస్టర్ బాల్ రాజ్ శిక్షణలో, ప్రముఖ మార్షల్ ఆర్ట్స్ ట్రైనర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్‌లీ) ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కసుకుర్తి రాహుల్, కసుకుర్తి చైతన్య, గౌండ్ల నిత్విక్ గౌడ్‌లు, స్కూల్ లెవల్ నుండి నేషనల్ ఛాంపియన్‌షిప్ దాకా అనేక పోటీల్లో పాల్గొని పతకాలు గెలుచుకుంటున్నారు.ఇటీవల నిర్వహించిన తెలంగాణ స్కూల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో, టాటా రత్న కప్‌లో ఈ ముగ్గురు విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరచి పలువురు నిర్వాహకులు, స్కూల్ అధ్యాపకులు, పేరెంట్స్, పోటిదారుల ప్రశంసలు అందుకున్నారు. రాహుల్, చైతన్య అన్నదమ్ములు, నిత్విక్ గౌడ్ కలిసి పలు విభాగాల్లో బంగారు పతకాలు సాధించడం గర్వకారణంగా మారింది.ఈ సందర్భంగా అకాడమీ ట్రైనర్ మాస్టర్ అహ్మద్ ఖాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, ట్రైనర్ బాల్ రాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసలు వెల్లువెత్తించారు.విద్యార్థుల విజయంపై స్పందించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "కుంగ్-ఫు వంటి మార్షల్ ఆర్ట్స్ విద్య శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా శక్తివంతంగా తీర్చిదిద్దుతుంది. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో, మనోధైర్యంతో ఎదగడానికి ఇది ఉపయోగపడుతుంది" అన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి నేషనల్ స్థాయికి ఎదుగుతున్న ఈ విద్యార్థులు మరింత పైస్థాయిలో నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# మల్లకల్ తేదీ 16 జూన్ 2025 రోజు మల్దకల్ మండలంలో రైతు భవనము నందు భూ భారతి రెవెన్యూ సదస్సు ఎస్ ఝూన్సీ రాణి మేడం మండల తాసిల్దార్

**గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 16 (మన సాక్షి గొంతుక)**



ఆధ్వర్యంలోనిర్వహించడం ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి నర్సింలు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల మరియు మల్లకల్ మండలం కోఆర్డినేటర్ టి పద్మ గారు హాజరై 1) మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో భూ సమస్యలు : – భూమిలేని నిరుపేద కూలి కుటుంబానికి చెందిన వారికి ప్రభుత్వ మిగులు భూములు ఒక కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని మరియు పట్ట భూమి ఇనామీ భూమి లావుని పట్టా సీలింగ్ భూమి ప్రభుత్వ భూమి పోడుభూమి వారసత్వం భూమి బాగా పంపకాలు సాదా బైనాము కొనుగోలు భూములు రిజిస్ట్రేషన్ కొనుగోలు దానం భూమి బహుమతి భూమి పాస్ బుక్ లో కొంత భూమి ఎక్కి వేరే సర్వే నెంబర్ భూమి ఎక్కి లేకపోవడం కొత్త రికార్డులు ఎక్కలేదు మిస్సింగ్ భూములు సర్వే నెంబర్ ఎక్కింది కానీ వారి పేరు మీద ఎక్కలేదు ముటేషన్ పెండింగు మరియు కొందరకు ఓఆర్సీ ఉన్న భూమి పట్టకాలేదు ఇలాంటి మొదలగు భూ సమస్యలతో కూడుకున్న సమస్యలను పలు గ్రామాల్లో గుర్తించిన విషయాలను భూభారతి రెవెన్యూ సదస్సులో వెంటనే పరిష్కారం చేయాలని రైతులను ఆఫీస్ పూర్త తిప్పుకోరాదని ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండల తాసిల్దార్ గారికి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. 2 ) రేషన్ కార్డు సమస్యలు గురించిపై తెలిపిన విషయాలను పురస్కరించుకొని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రైతులతో మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పైన మరియు భూమిలేని కూలి కుటుంబానికి చెందిన కూలీలను వారి సమస్యలను పైన అధ్యయనం చేసిన సమస్యలను పాంప్లేన్టు రూపంలో పాంప్లెంట్ తయారుచేసి మరియు మెమొండమును తయారుచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి అనగా జాతీయ నాయకుల జయంతి లను పురస్కరించుకొని మరియు అక్టోబర్ 16 ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ప్రపంచ మహిళ దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ప్రపంచ వాతావరణ కాలుష్య దినోత్సవమును పురస్కరించుకొని మేడే కార్యక్రమంలో పురస్కరించుకొని ఇలా ఎన్నో పర్యాయాలు జిల్లా కలెక్టర్ మరియు అన్ని మండలాల తగిల్దర్ గారికి మెమోరాండాలు ఇచ్చి ఇట్టి మెమొరండాలను గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు చేరే విధంగా చేయడం జరిగింది ఇట్టి విషయంపై ఈరోజు తాసిల్దారు గారు వారి పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు భూమిలేని నిరపేద కూలి కుటుంబాలకు చెందిన కూలీలు రేషన్కాల్లో పేర్లు ఎక్కలేని కుటుంబాలు అందరూ పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 16 (మన సాక్షి గొంతుక)



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈరోజు కలెక్టర్ కి జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల కొరత గురించి జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ, జిల్లా బ లల హక్కుల పరిరక్షణ వేదిక మరియు తల్లుల కమిటీ తరఫున విన్నపము.రాష్ట్రంలో దేశంలోనే విద్యాపరంగా వెనుకబడిన జిల్లాగా మన ప్రాంతం ఉండడం దురదృష్టకరం. ముఖ్యంగా కేటి దొడ్డి, గట్టు మండలాలలో విద్యా శాతం అక్షరాస్యత తక్కువగా ఉండడం ఆందోళనకరం బాలల హక్కుల పరిరక్షణ వేదిక, అఖిలపక్ష కమిటీ విచారణలో కేటి దొడ్డి మండలంలో నూరు మంది ఉపాధ్యాయులు, గట్టు మండలంలో 80 మందికి పైగా ఇంకా కొన్ని మండలాలలో ఉపాధ్యాయులు కొరత ఉందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. దానికి సంబంధించి సమాచారాన్ని మీ ముందు ఉంచుతున్నాము. ఈ రకంగా పరిశీలిస్తే మొత్తం జిల్లాలో 1500 మంది ఉపాధ్యాయుల కొరత ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాం.అసలే ప్రభుత్వ బడులకు ప్రజలు తమ పిల్లలను పంపని పరిస్థితి, ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల పుట్టుకొచ్చి విపరిమితమైన ఫీజుల పెంపుదలతో పేదల నడ్డి విరుస్తున్నారు. వాటి మీద సరైన పర్యవేక్షణ కావాల్సి ఉంది. ఫీజుల నియంత్రణ, విద్యాహక్కు చట్టం అమలుచేయడం లేదు. ప్రతి పాఠశాలలో 25% పేద విద్యార్థులకు ఉచిత విద్య అమలుకు నోచుకోవడం లేదు. మౌలిక వసతులు లేవు, ఇన్చార్జి డిఈఓలతోనడుపుచున్నాము. ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత పిల్లల సంఖ్య పరిపూర్ణంగా లేరు. కనుక ఉపాధ్యాయుల భర్తీ చేయని పరిస్థితి ఉంటే గతంలో మాదిరి విద్యా వాలంటరీలను తక్షణము అవసరాలకు అనుగుణంగా నియమించాలని కోరుచున్నాము. శాశ్వత పరిష్కారము చేయని పక్షంలో విద్య వాలంటీర్లను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. జోగులంబ జిల్లాలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించుట. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలలను తిరిగి తెరిపించుట. ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించలేని పక్షంలో విద్యా వాలంటీర్లను నియమించుట.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, చాకలి ఆంజనేయులు, ఆటో మక్బుల్, మాచర్ల ప్రకాష్, సిపిఎం వెంకటస్వామి, అతికూర్ రహిమాన్ మోహన్ రావు శంకర్ ప్రభాకర్, దండోరా ఆంజనేయులు, ఎస్సీ, హనుమంతు, నందిన్నె వీరన్న, అనిమిరెడ్డి, చిన్నపాడు ఆంజనేయులు ఎల్కూరు భాస్కర్, సాయికుమార్, జయన్న, విద్యార్థి నాయకులు యూనస్, తీర్మల్, చాందు పాషా, సవిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ అడ్హాక్ కమిటీకి కొత్త కన్వీనర్లు ఎంపిక

గ్రామపంచాయతీ సిబ్బందికి శాశ్వత ఉద్యోగ భద్రత డిమాండ్

మన సాక్షి గొంతుక  ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)







గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల హడ్ హక్ కమిటీ ఏర్పాటు.పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నేతలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు,సాదుల శ్రీకాంత్,బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు.త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని,పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని,కారోబార్,బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని,గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ అడ్హాక్ కన్వీనర్లుగా పిల్లి రవి,మేకల శ్రీధర్,కంజర్ల భాస్కర్,జంగయ్య, వంగ రవీందర్,మురళి,కొండ గొర్ల శీను,అంకం సదానందం,రత్నాపురం పద్మారావు,చిలుక మారుతి.సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు.హడ్ హాక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా ముఖ్య నాయకులు జొన్నకోటి వెంకటేష్,బాలరాజు,శ్రీనివాస్,దయాకర్ రెడ్డి,ములుగు సురేందర్,రాగల లక్ష్మణ్,పరశురాములు రాజు,విజయ్,సంతోష్ కుమార్,కృష్ణ,కనుకయ్య,రమేష్,తిరుపతి,మహేందర్,శేఖర్ కొమురవెల్లి ప్రదీప్ సతీష్,ప్రభాకర్,గొల్లపల్లి బాబు,ఇప్ప వెంకటేష్,బాలరాజు,ఆంజనేయులు,రాజ్ మీరు, రాజేందర్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేస్తా సుగుణారెడ్డి

పోలీసులను హెచ్చరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు

కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం కల్పించాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన సుగుణరెడ్డి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణరెడ్డి మాట్లాడుతూ... మా నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వస్తే పోలీసులు అడ్డగించడంతో వాగ్వాదానికి దిగిన సుగుణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి %డ% ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టు విక్రమార్క జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడానికి వెళ్లిన తరుణంలో.. పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడం కోసం కార్యకర్తలు నాయకులు రావడంతో.. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాదాపు నాలుగు గంటలు వేచి ఉన్నప్పటికీ నాయకుడిని కలిసే అవకాశం పోలీసులు ఇవ్వకపోవడంతో.. పోలీసులతో వాగ్వాదానికి దిగి మరి ప్రజా నాయకుడు అయినటువంటి బట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది నిత్యం ప్రజా సేవలో నిమగ్నమౌతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగించాలని. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి తెలియజేశారు


## గాంధీ ఆసుపత్రిలో శానిటేషన్ మెరుగుపరచాలి..

శానిటేషన్ కంపెనీలు ప్రతినెల సిబ్బందికి జీతాలు సక్రమంగా చెల్లించాలి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్




మన సాక్షి గొంతుక జూన్ 16 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో రోగులకు విశిష్ట సేవలందిస్తున్న గాంధీ ఆస్పత్రిలో శానిటేషన్ పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీ లతో తరచుగా సమీక్ష చేస్తూ పారిశుద్ధ్యన్ని మరింత మెరుగుపరచాలని గాంధీ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజకుమారీ ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం గాంధీ ఆసుపత్రిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సందర్శించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శానీటేషన్ కంపెనీలు ప్రతినెల సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని తన దృష్టికి వచ్చిందని ఇది సరైన పద్ధతి కాదని వెంటనే వారికి జీతాలు చెల్లించేలా సూపరిండెంట్ రాజకుమారి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శానిటేషన్ కాంట్రాక్టర్లతో తో మాట్లాడి జీతాలు సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సక్రమంగా జీతాలు చెల్లిస్తేనే శానీటేషన్ కార్మికులు పరిసరాలు పరిశుభ్రంగా చూస్తారని పారిశుధ్యంలో ఎలాంటి సమస్యలు ఉండవని ఈ విషయంపై సూపరిండెంట్ రాజకుమారి ప్రత్యేక శ్రద్ధలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



## టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నీ కలిసిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు...మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జూన్ 16 హైదరాబాద్ తెలంగాణ టిపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ నీ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కాశీబుగ్గ 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరదరాజేశ్వరరావు, పోచమ్మ మైదాన్ 25వ డివిజన్ కార్పొరేటర్, బస్వరాజ్ శిరీష శ్రీమన్, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కొరివి పరమేశ్వర్ లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ డిసిసి కార్పొరేటర్లు జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు మాజీ డివిజన్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీని శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు మాజీ కార్పొరేటర్ ధూపం సంపత్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, జన్ను రవి, పెండేల కొమురయ్య,బిల్లా శ్రీకాంత్, ఆరెల్లి రవి, వెల్దండి లక్ష్మణ్,పెండెల స్వరాజ్, తోట బాలరాజు, చిరంజీవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో సహా ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. కాగా తెలంగాణ రాష్ట్రానికి కొత్త పీసీసి ప్రెసిడెంట్ గా 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ను ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీకి ఆయన సేవలు ఎంతో ముఖ్యమని వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని నాయకులు తెలియజేశారు



## విద్యుత్ శాఖఅధికారుల హెచ్చరికలు బేఖారత్ చేయని కొంతమంది కేబుల్ ఆపరేటర్లు

మన సాక్షి గొంతుక /న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్

మధిర మున్సిపాలిటీలో అనధికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కవెంటనే విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలకు ఎటువంటి అనుమతులు లేకుండా వేలాడుతు ఉన్నటువంటి కేబుల్ లను తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు కానీ అవేమీ పట్టనట్టు కేబుల్ ఆపరేటర్లు కేబుల్ లను విచ్చలవిడిగా అస్తవ్యస్తంగా వదిలిపెట్టారు. రైల్వే ప్లైఓవర్ పై కూడా అనేక ప్రాంతాల్లో కేబుల్ ను ప్రమాదకరంగా వదిలిపెట్టడంపై ప్రజల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరగరాని జరిగితే దీనికి ఎవరు బాధ్యతలు అవుతారని వెంటనే విద్యుత్ అధికారులు అస్తవ్యస్తంగా వదిలిపెట్టిన కేబుల్ ఆపరేటర్ల పై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి రాములు ముదిరాజ్ మరణంతో తీరని లోటు మాజీమంత్రి

మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు తండ్రి మరణ వార్త తెలిసిన వెంటనే తుమ్మలూరు గ్రామానికి చేరుకొని నివాళులర్పించిన మాజీ మంత్రి మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామానికి చెందిన రాజమోని.రాజు ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు రాజమోని.రాములు ముదిరాజ్ మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు లిపి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన తుమ్మలూర్ గ్రామం చేరుకుని రాములు పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నాన్న లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని రాజు ఓదార్చారు...మాజీ మంత్రి తో పాటు పాటు మహేశ్వరం మండలం పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ ,వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి ,మహేశ్వరం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్ ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం.సుధాకర్ రెడ్డి ,కర్రోళ్ల చెంద్రయ్య ,జాన్ రెడ్డి ,దేవుల నాయక్ ,మిద్దె.విద్యాకర్ ,మాజీ సర్పంచ్లు మంత్రి రాజేష్ ,గాదె.థామస్ రెడ్డి ,మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ ,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని. ప్రభాకర్,గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు.కృష్ణా యాదవ్,శివ,తుమ్మలూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రామకృష్ణారెడ్డి

ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయించిన పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి
మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... దగ్గరుండి ముగ్గు పోయించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారందరికీ నేను దగ్గరుండి మొదటి విడత రెండో విడత మూడో విడతలు గా ప్రతి ఒక్కరికి గ్రామంలో బిల్లులు వచ్చే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది




## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

మన సాక్షి గొంతుక/ న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్

మధిర మండల పరిధిలోని నక్కలగరువు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ వారు నోటు పుస్తకాలను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మధులిక గారు మాట్లాడుతూ పేదవారికి సహాయం చేయాలని ఆలోచనతో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు తమ మిత్రులతో కలిసి ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకున్న మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చి వారి భవితకు పాటుపడాలని అభిలాషించారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ బాధ్యులు మరియు మిత్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నాగార్జున రావు గ్రామ పెద్దలు సంపసాల రామకృష్ణ ,ఎరదేశి మల్లికార్జున్, శ్రీరాములు పాఠశాల ఉపాధ్యాయులు వివి కృష్ణారెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి



ఈరోజు ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన "రైతు నేస్తం" కార్యక్రమంలో భాగంగావీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన మరియు పరికరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో మాట్లాడి సందేశాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధికారులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొనడం జరిగింది

## కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం. పేదోడి కళ్ళల్లో ఆనందం

కాంగ్రెస్ పార్టీ మండల్ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు%డ% గాజులపల్లి నరసింహ చేతుల మీదుగా ఇళ్ల పట్టా పంపిణీ
మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. కాంగ్రెస్ పార్టీ మండల్ సీనియర్ నాయకులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ మాజీ వార్డ్ సభ్యులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది ఇప్పటికీ కూడా కొన్ని గ్రామాలలో.. ఇందిరమ్మ రాజ్యంలోనే కట్టించిన ఇండ్లను ఇంకా మనము చూస్తున్నాం.. అదేవిధంగా హస్తం గుర్తు అంటేనే పేదోడికి అన్నం పెట్టే విధంగా ఉంటుంది మరియు ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం కావాలనే కోరిక ఏదైతే ఉంటుందో అది కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గణపురం రాజు, కావలి శ్రీశైలం తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## ఇందిరమ్మ ఇళ్లకు మట్టిని కల్పించాలి చిక్కిరి.శ్రీకాంత్

ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వాళ్లకు మాత్రమే మట్టిని గ్రామంలో తీసుకునే అవకాశం కల్పించాలి తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి.శ్రీకాంత్
మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రం లో గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరైతే అర్హులుగా ఉన్నారో గుర్తించి వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మాత్రమే మట్టిని కూడా సరఫరా చేయాలని మరియు కొంతమంది ఇదే అదనంగా చూసుకొని ఒక్క ట్రాక్టర్ కి 400 నుండి 500 వరకు తీసుకోవడం జరుగుతుంది పూర్తిగా ఇంటి దగ్గరికి వచ్చే వరకి 1500 వరకు ఒక్క టాక్టర్ మట్టికి ఖర్చు వస్తుంది దయచేసి ప్రభుత్వం వెంటనే దీనిపైన గ్రామంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు ఎవరైతే నిర్మించుకుంటున్నారో వారందరికీ కూడా గ్రామం లోనుండి మట్టి తీసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు అలాగే ఈ యొక్క దళారులు ఎవరైతే ఉన్నారో.. 500 కు 400 కు మట్టి అమ్ముకుంటున్నారో... బయటి వారికి అమ్ముకునే సరే కానీ ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం ప్రభుత్వం సహాయం చేయాలని.. గ్రామంలోనే అవకాశం కల్పించాలని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

## చిట్టినాడ్ సిమెంట్ అవగాహన సదస్సులోపాల్గొన్నచిక్కిరిశ్రీకాంత్

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
చిట్టినాడ్ యజమాన్యం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. చిట్టి నాడ్ సిమెంట్ యజమాన్యం ఆధ్వర్యంలో.. యొక్క అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి ఆయిల శ్రీకాంత్ గౌడ్ డీలర్ దగ్గర ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది అని తెలియజేశారు ఆ యొక్క సిమెంట్ గురించి గ్రామంలో ఉన్న పెద్దలకు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... నాకు ఉన్న పరిచయాల మేరకు నేను ప్రతి ఒక్కరికి కూడా ఈ యొక్క సిమెంటు గురించి తెలియజేస్తానని యజమానానికి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## సిపిఐ శాఖ మహాసభల్లో నూతన కమిటీ ఎన్నుకోలు

కార్మికుల, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది-శంషాబాద్ మండల కార్యదర్శి, బి ఓ సి రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రా గిరి
శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కాలనీలోపార్టీ నూతన శాఖ కమిటీ

అన్నెపు ప్రభు శాఖ కార్యదర్శిగా, హరి సహాయ కార్యదర్శిగా,ఏకగ్రీవంగా, ఎన్నికశంషాబాద్, జూన్ 16 (మన సాక్షి గొంతుక ప్రతినిధి:రాష్ట్ర రాజధాని పరిసర ప్రాంతమైన శంషాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ కాలనీలో సోమవారం నాడు సిపిఐ పార్టీ శాఖ మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా,ఎన్నుకున్నారు. ఇందులో అన్నెపు ప్రభు శాఖ కార్యదర్శిగా, హరి సహాయ కార్యదర్శిగా పదవీలోకి వచ్చారు.సభకు మండల కార్యదర్శి, బి ఓ సి రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రా గిరి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, బి ఓ సి రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నెపు ప్రభు, బి ఓ సి మండల కార్యదర్శి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. శాశ్వత ఉద్యోగాల కోసం పోరాటం తప్పదు" అని ఆర్. యాదగిరి స్పష్టం చేశారు."రాజకీయాలు ప్రైవేటు సంస్థల చేతిలోకి వెళ్లిపోయే ఈ కాలంలో, వామపక్ష పార్టీలు మాత్రమే ప్రజల పక్షాన నిలబడ్డాయి" అని నర్రా గిరి అన్నారు."ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యల పట్ల,ఉద్యమాలే మార్గం" అని అన్నెపు ప్రభు తెలిపారు.ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాలు, కాలనీల సమస్యలు, నీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, వృద్ధుల పెన్షన్లు, యువత నిరుద్యోగం వంటి అంశాలపై చర్చ జరిగింది. పార్టీ బలోపేతంతో పాటు, స్థానిక ఎన్నికలలో ప్రత్యామ్నాయ రాజకీయాలను నిర్మించే దిశగా వ్యూహరచన జరిగింది.సమావేశం అనంతరం కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం చేయగా, హాజరైన నాయకులు కొత్త బాధ్యతలు స్వీకరించిన వారిని అభినందించారు. పార్టీ బలంగా ఉన్నప్పుడు ప్రజలకు మార్గం స్పష్టంగా ఉంటుందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మూడు నెలల రేషన్ పంపిణీ కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కర్రెడ్ల నరేందర్ రెడ్డి

మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు అమ్మకు వందనం కేశంపేట మండలం ఇన్చార్జ్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి. మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



సంతాపూర్ గ్రామంలో మూడు నెలల బియ్యం పంపిణీ కార్యక్రమంలో అమ్మకు వందనం మండల ఇన్చార్జ్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో తీసుకున్న అద్భుతమైన నిర్ణయం.ప్రతి నెలకు ఒకసారి ఇచ్చే బియ్యం ని వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని,నిరుపేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేసినారు.పేదల కోసం,పేదల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని,భారతదేశంలోని అత్యుత్తమ పరిపాలన అందిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ ఆ పార్టీలో పనిచేస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నానని కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ,శ్రీను దశరథ, శ్రీశైలం, అత్తయ్య మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## నేనేమైనాఉగ్రవాదినా.?నక్సలైటునా.?

షాద్‌నగర్ బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ




షాద్ నగర్. జూన్ 16(మన సాక్షి గొంతుక )తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కుంభకోణం ఇప్పుడు షాద్‌నగర్‌కి కూడా తాకింది. రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు పోలీసులు ధృవీకరించారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ పర్మిషన్ ఎలా.. ఎందుకు? గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఉగ్రవాదం, నక్సలిజం అనుమానాలతో విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. కానీ వాస్తవంగా రాజకీయ ప్రయోజనాల కోసమే ఇది జరిగిందని విశ్లేషకుల అభిప్రాయం.నంబర్ ట్యాపింగ్ గుర్తింపు,జూన్ 14న జూబ్లీహిల్స్ పోలీసుల నుంచి విచారణకు పిలుపు అందిన అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు జరిగిన ఫోన్ సంభాషణల డేటా పోలీసుల వద్ద ఉందని ఆయన తెలిపారు. తన వ్యక్తిగత నెంబర్ 9618567566 ట్యాప్ అయ్యిందని స్పష్టం చేశారు."ఎంత పెద్ద వారైనా శిక్షించాలి" విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూలి,"నేను నక్సలైటు కాదు.. ఉగ్రవాది కాదు..! అయినా నాకు ఇలా వ్యవహరించడం భావ్యం కాదు. నా ప్రైవసీని దెబ్బతీశారు. ఎన్నికల సమయంలో అప్రాధానమైన కేసులు పెట్టారు. కుట్రపూరితంగా 8 కేసులు నమోదు చేశారు. ఎవరి ప్రమేయం ఉన్నా, ఎంత పెద్దవారైనా సరే, తగిన శిక్ష పడాలి."రాజకీయ ప్రభావంతో ఫోన్ ట్యాపింగ్?విష్ణువర్ధన్ రెడ్డి అప్పట్లో షాద్‌నగర్ బలమైన అభ్యర్థిగా ప్రచారంలో ఉండడంతో ప్రత్యర్థులు భయపడినట్లు సమాచారం. అందుకే ట్యాపింగ్‌కు పూనుకున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఓటమితో బయటపడిన స్కాంబీఆర్ఎస్ ఓడిపోవడంతో, కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అప్పటి ప్రభుత్వం ఆధ్వర్యంలో ట్యాపింగ్‌కు సంబంధించిన కొన్ని హార్ట్ డిస్కులు నాశనం చేసినట్లు సమాచారం.ప్రజా హక్కుల హననం తన భార్య, కుటుంబ సభ్యులు, మీడియా, నేతలు, కార్యకర్తలతో మాట్లాడిన విషయాలు గోప్యతగా ఉండాల్సింది గోప్యంగా విన్నారని ఆయన ఆరోపించారు. ఇది ఒక వ్యక్తి ప్రాథమిక హక్కుల హననం అని పేర్కొన్నారు.

## సమాఖ్య సురక్ష సాయంతో సభ్యుని కుటుంబానికి అండగా ఆదిత్య పొదుపు సంఘం

పానుగంటి రాఘవేందర్ వారసులకు రూ. 25,000 విపత్కాల సహాయం
పిల్లోనిగూడ, పాలమాకుల సమాఖ్య నుండి ఉదార హస్తం శంషాబాద్.మన సాక్షి గొంతుక (ప్రతినిధి):



పిల్లోనిగూడ,పాలమాకుల సమాఖ్యకు చెందిన ఆదిత్య పొదుపు సంఘం ఒక సభ్యుని కుటుంబానికి విపత్కాలంలో అండగా నిలిచింది. సంఘ సభ్యుడు పానుగంటి రాఘవేందర్ అకాల మరణం చెందగా, వారి కుటుంబానికి సురక్ష విపత్తు సహాయ నిధి నుంచి రూ. 25,000/- అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం పిల్లోనిగూడ గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది సభ్యుని సేవలకు గుర్తింపుగా %-% సంఘం నుండి ఆర్థిక సహాయం పానుగంటి రాఘవేందర్ గారు సంఘంలో చురుకైన సభ్యుడిగా సేవలందించిన సంగతి తెలిసిందే. సురక్ష నిధి సభ్యత్వం ద్వారా, ఆయన అకాల మరణం తర్వాత కుటుంబానికి ఆర్థిక భరోసాగా ఈ సాయం అందించబడింది. ఇది సంఘ సహకార వ్యవస్థ ఎంత ప్రయోజనదాయకమో చెప్పే ఉదాహరణగా నిలిచింది.విపత్కాలంలో సాయం %-% మానవత్వం చాటిన సంఘం ఈ సందర్భంగా పాలమాకుల సమాఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ "ఒక్కొక్కరుగా పొదుపు చేసిన నిధి, ఇలాంటి సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది. ఇది కేవలం ఆర్థిక సాయం కాదు... సభ్యుని కుటుంబానికి సంఘం చూపే ఓ శ్రద్ధ, బాధ్యత," అని పేర్కొన్నారు.సంఘాల బలమే సంఘీభావానికి నాంది,ఈ సంఘటన సమాఖ్య పద్ధతిలో నడిచే పొదుపు సంఘాల ప్రాముఖ్యతను మరోసారి రుజువు చేసింది. "మనం ఒకరికి ఒకరం అండగా ఉండాలి" అనే సంకల్పంతో నడిచే సంఘాల తత్వాన్ని ప్రతిబింబించే సంఘటనగా ఈ సురక్ష సహాయం నిలిచింది.సంక్షేమానికి మార్గదర్శకమైన చర్య,ఇలాంటి సంఘాలు మరియు సమాఖ్యలు పల్లె జీవన విధానంలో ఆర్థిక భద్రతకు కొలమానంగా మారుతున్నాయి. సభ్యులు వెచ్చించిన డబ్బుకు విలువ, అవసరానికి అండ, సంఘ బలానికి గుర్తింపు ఇదే కావచ్చు.



## గవర్నమెంట్ స్కూల్ కి ప్రైవేట్ బస్సు

జెడ్పీహెచ్ఎస్ కోళ్ల పడకల్ స్కూల్‌కు కొత్త బస్సు ప్రారంభం %-% గ్రామాల పెద్దల సమన్వయంతో గొప్ప ఉపకారం. మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ (జిల్లా పరిషత్ హైస్కూల్) ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కొత్త స్కూల్ బస్సును ప్రారంభించారు.ఈ బస్సు పోరండ్ల,దుబ్బచర్ల,సుభన్‌పూర్, దిల్వార్ గూడా, షేర్ గూడెం భద్రాయపల్లె,సిద్ధాపురం వంటి పక్క గ్రామాల పిల్లలను కోళ్ల పడకల్ పాఠశాలకు రవాణా వసతులు లేనందున,పాఠశాలకు టైం రాలేకపోతున్నారని స్కూల్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సమన్వయం చేస్తూ ఏదైనా సహకారం అందించాలని తెలియజేశారు.ప్రైవేట్ పాఠశాలలతో పోటీగా,కోళ్ల పడకల్ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు %-% డిజిటల్ తరగతులు,కంప్యూటర్లు,శుభ్రమైన వాష్‌రూమ్స్,మధ్యాహ్న భోజనం,పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్ %-% అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గు చూపకుండా,స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యనందించాలన్న లక్ష్యంతో గ్రామ పెద్దలు,యువకులు, ప్రజాప్రతినిధులు కలిసి బస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందిగామ నర్సింహా,హన్మగాళ్ల చెందయ్య,ఇప్పలపల్లి నారాయణ రెడ్డి,ఐతావాదా నర్సింహా,ఆవుల మల్లేష్,చేపంగి ప్రవీణ్, సంఘం భాస్కర్ గౌడ్,సోలిపేట అనంత రెడ్డి,ఎల్కటి రఘుపతి,కట్టెల శేఖర్,నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.స్కూల్ టీచర్ల బృందం కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంక్షేమం పట్ల తమ కృతనిశ్చయాన్ని వ్యక్తపరిచారు.మన ఊరిలోని స్కూల్‌ను మనమే అభివృద్ధి పరచుకుందాం అనే నినాదంతో గ్రామ ప్రజలు చొరవ తీసుకోవడం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

## పాపిరెడ్డిగూడకు హై వోల్టేజ్ సమస్యకు పూర్తి విరామం!

**ఇళ్లపై నుంచి 11 కేవీ లైన్ తొలగింపు %-% 25 ఏళ్ల భయానికి ఫుల్ స్టాప్**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ %-% వారం రోజుల్లోనే పని పూర్తి, గ్రామస్థుల హర్షాతిరేకం**
**కేశంపేట (మన సాక్షి గొంతుక ప్రతినిధి):**



పాపిరెడ్డిగూడ గ్రామం వాసులు గత రెండున్నర దశాబ్దాలుగా భయాందోళనతో జీవిస్తున్న ఒక తీవ్ర సమస్యకు చివరికి ముగింపు లభించింది. ఇళ్లపై నుంచి నడుస్తున్న 11 కిలో వోల్ట్ హై వోల్టేజ్ విద్యుత్ తీగలు గ్రామ ప్రజల శ్వాసను కూడా బిగింపజేశాయి. వర్షం పడినా, పిల్లలు ఆడినా, పైకప్పులకు ఎవరైనా ఎక్కినా... విద్యుత్ తీగల ముప్పు గ్రామం మీద నీలిచాయలా అలముకున్నది. ఇక ఆ ముప్పు కాలం చరిత్రలోకి చేరిపోయింది.ఇటీవల గ్రామస్తులు ఒకస్వరంగా సమస్యను విపులంగా వివరిస్తూ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, "ప్రజల భద్రతే నాకు ముఖ్యము. ఆలస్యం లేకుండా చర్యలు తీసుకుంటాం" అంటూ అధికారులను ఆదేశించారు.వారంరోజుల్లో తీగల తొలగింపు %-% ఊరంతా సంబరాలుప్రజా సమస్యను పట్టించుకునే నాయకత్వం అంటే ఇదేనని గ్రామస్థులు ప్రశంసించారు. వినతిపత్రం ఇచ్చిన వారం రోజులోపే, విద్యుత్ శాఖ అధికారులు రంగంలోకి దిగి 11 కేవీ తీగల మార్గాన్ని మళ్లించారు. ఇకపై ఆ తీగలు ఇళ్లపై కాకుండా, గ్రామానికి పక్కనే కొత్త విద్యుత్ స్తంభాలపై వెళ్తున్నాయి. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.భయంతో మెల్లగా బ్రతకాల్సిన రోజులకు ఎండ్ కార్డు30కి పైగా ఇండ్లపైనుంచి నడుస్తున్న తీగలు వలన పిల్లలు బయట ఆడలేరు, పెద్దలు పైకప్పులకు వెళ్లలేరు, ఆవులు%-%గోరులు కూడా బయటకు రాలే పరిస్థితి. వర్షాకాలంలో మోస్తరు ఈదురు గాలికి తీగలు తాకుతాయేమోననే ఆందోళన ప్రతి ఇంట్లోను కలుగుతోంది. ఇక అలాంటి పరిస్థితులకు పూర్తిగా తెరపడింది."ఇలాంటి స్పందనే ప్రజాసేవకు నిదర్శనం" %-% గ్రామస్థుల హర్షంఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ %-%మేము ఎన్నిసార్లు అధికారులు దగ్గరకు వెళ్లాం, ఫలితం లేకపోయింది. కానీ శంకర్ గారు మాటిచ్చిన ఏడవ రోజు తీగలు తొలగించారు. ఇది మాకు ఒక గొప్ప గిఫ్ట్‌లాంటిది. ఇలాంటి నాయకుడు మనకు ఉండటం గర్వంగా ఉంది." అని అన్నారు."శ్రవణ్ రెడ్డి ఎప్పుడూ మాతో ఉంటారు. ఆయన లేకపోతే ఇది సాధ్యపడేది కాదు. మేమంతా ఆయనకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం" అని అన్నారు.ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రవర్తించిన ఎమ్మెల్యే శంకర్ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకత్వానికి భిన్నంగా, ప్రతి సమస్యపై స్పందించాల్సిన ప్రజానాయకుడి గుణాన్ని వీర్లపల్లి శంకర్ చూపారు. తన నియోజకవర్గంలోని ఒక్క గ్రామస్థుడి సమస్యకైనా స్పందించి, తక్షణమే పరిష్కారం అందించాలన్నది ఆయన ధోరణిని నిదర్శిస్తుంది.ముగింపులో ఒక గొప్ప సందేశంపాపిరెడ్డిగూడకు ఈ పరిష్కారం ఒక చిన్న విషయం కాదు. ఇది ప్రజా నాయకత్వం అంటే ఏమిటో చూపించే బహుళ గుణాత్మక ఉదాహరణ. ఈ ఘటన తాలూకు స్పందన రాష్ట్రంలోని ప్రతి ప్రజా ప్రతినిధికి ఒక మార్గదర్శకంగా నిలవాలని ఆశించాలి.

# పోలేపాక కుమారస్వామి శవంతో న్యాయం చేయాలని ధర్నా..

బండి కుమారస్వామిని కటినంగా శిక్షించాలని డిమాండ్..
మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్




మన సాక్షి గొంతుక జూన్ 16 భూకబ్జాదారులైన బండి కుమారస్వామి,తాళ్ల మల్లేశం, పులి రంజిత్ రెడ్డి ల ఆగడాలకు బలైపోయిన పోలెపాక కుమారస్వామి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన శవంతో దళిత సంఘాల నాయకులు కలకోటి మహేందర్, సంఘి ఏలేందర్,మాదాసి సురేష్ ఆధ్వర్యంలో వరంగల్ నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ వద్ద ధర్నా చేశారు. దీంతో దాదాపు నలువైపులా పది కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు అంతరాయం జరిగింది.విషయం తెలుసుకున్న మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్, మామునూరు సిఐ ఒంటేరు రమేష్ లు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న దళిత నాయకులను శాంతింపజేశారు. అయినప్పటికీ దళితుడైన పోలేపాక కుమారస్వామి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని దళిత సంఘాల నాయకులు,బాధిత కుటుంబ సభ్యులు భీష్మించి కూర్చోని వుయ్ వాంట్ జస్టిస్.. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి... ఖబర్దార్ భూకబ్జాదారుల్లారా...అని నిలదీస్తూ జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన ఉధృతం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్సు కరీమాబాద్ ప్రాంతంలోని తాళ్ల పద్మావతి కాలేజీ వద్ద నిరుపేద దళితుడైన పోలెపాక కుమార్ స్వామికి ఆరున్నర ఎకరాల భూమి ఉండగా అందులో నుండి 5 ఎకరాలు విక్రయించగా మిగిలిన ఎకరన్నర భూమిని బండి కుమారస్వామి,తాళ్ల మల్లేశం, పులి రంజిత్ రెడ్డిలు ఆక్రమించుకొని కబ్జాకు పాల్పడి,బాధితుడని కులం పేరుతో దూషించి,గదిలో బంధించి కొట్టడంతో పాటు చంపుతామని బెదిరించి, భయభ్రాంతులకు గురి చేయడంతో గత వారం రోజుల క్రితం పెట్రోల్ వంటిపై పోసుకొని నిప్పు అంటించుకొని 80 శాతం కాలిన గాయాలతో ఈరోజు మరణించాడని ఆయన మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం ఉండడంతో సమాచారం తెలుసుకున్న మట్టేవాడ ఏసీపి నందిరాం నాయక్,ఖిలా వరంగల్ తహసిల్దార్ బండి నాగేశ్వరావు వచ్చి ఆందోళనకారులను శాంతింపజేసి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో దళిత, ప్రజాసంఘాల సంఘాల నాయకులు బస్కే నాగరాజు, జన్ను అనిల్ కుమార్,మంద నవీన్, కేడల ప్రసాద్,రాచర్ల బాలరాజు,వేల్పుగొండ నర్సింగరావు,పోలేపాక మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

మనస్సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు భరత్ విద్య సంస్థల అధినేత గౌరవనీయులు శీలం వెంకట రెడ్డి సతీమణి శ్రీమతి విద్యాలత పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితంలేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు మహెూన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు విద్య లత గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.















# చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలు, రజక సంఘం ప్రతినిధుల పిలుపుతో కార్యక్రమం
ఉద్యమ చరిత్రలో వీర వనితకు స్మారక చిహ్నం కేశంపేట, జూన్ 16 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):



తెలంగాణ రాష్ట్రానికి, రైతాంగ ఉద్యమ చరిత్రకు చిరస్మరణీయులైన వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కోసం కేశంపేట్ మండల కేంద్రంలో ఆదివారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కాంగ్రెస్ పార్టీ నేతలు, మండల రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చోటుచేసుకుంది.స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి గుర్తింపుగాఉద్యమకారిణిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు అవసరాన్ని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ఇది విగ్రహ ప్రతిష్టాపన కాదు... ఇది చరిత్రకు, ఉద్యమ స్ఫూర్తికి అర్పించే వినయ నివేదన" అని వారు అభిప్రాయపడ్డారు.పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, నాయకులు బిస కరుణాకర్ రెడ్డి, యెన్నం శ్రీధర్ రెడ్డి, లంకాల సురేష్ రెడ్డి, వై. గిరి యాదవ్, యస్. రూప్లా నాయక్, శ్రీకాంత్ రెడ్డి, కడ్తాల శ్రీధర్, నర్సింహా, శ్రీను, మండల రజక సంఘానికి చెందిన నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.ప్రజా చైతన్యానికి బలం చేకూర్చే కార్యక్రమాలు కొనసాగాలి అని నేతలు పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం చాకలి ఐలమ్మ జీవిత సంగతులు, త్యాగాలను తెలియజేస్తూ పలు ఉపన్యాసాలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
హైదరాబాద్, జూన్ 16 (మన సాక్షి గొంతుక ప్రతినిధి )




రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి, శిక్షణ, సామర్థ్యవృద్ధి లక్ష్యంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,సోమవారం ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1034 రైతు వేదికలతో వర్చువల్ విధంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "రైతు నేస్తం రైతులకు శాస్త్రీయంగా వ్యవసాయం చేయడం ఎలా, పంటల ఎంపిక, మౌలిక సదుపాయాలు, మార్కెట్ సమాచారం వంటి అంశాల్లో మార్గనిర్దేశనం చేస్తుంది," అని అన్నారు. "రైతన్నల సమస్యలను అడిగి తెలుసుకోవడం, పరిష్కార మార్గాలు సూచించడం ఈ కార్యక్రమం లక్ష్యం," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి 1500మంది రైతులు ప్రత్యక్షంగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా పాల్గొని, రైతులకు ఉపయోగపడే ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ, "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. ఈ తరహా కార్యక్రమాలు రైతులలో కొత్త ఆశావహ ధోరణిని తీసుకొస్తాయి," అని తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ముందే నిర్ణయం తీసుకోకపోతే ఓటుకు సిద్ధం కాదని హెచ్చరిక

వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ఆశలు ప్రభుత్వ వైపు

రంగారెడ్డి, జూన్ 16 (ప్రత్యేక ప్రతినిధి):గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, సామాజిక న్యాయం కోసం చాటుగా నిలిచిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ప్రభుత్వం ముందుకు తమ డిమాండ్లతో వచ్చారు. గ్రామ పంచాయతీ స్థాయిలో కనీసం 10% మంది చేయూత పింఛన్ పొందే లబ్ధిదారులు ఉన్నప్పటికీ, ఇప్పటికీ వారి పెన్షన్ పెంపుపై స్పష్టత లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది."చేయూత పెంచకపోతే ఓట్లు అడిగే అర్హత లేదు"ఒక గ్రామస్థుడు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో చేయూత పెన్షన్ పెంచకపోతే ఈ ప్రభుత్వానికి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇక న్యాయం కోసం తలెత్తుతున్నారు. ఈ ఎన్నికల కంటే ముందే నిర్ణయం తీసుకోకపోతే, ఓట్లు అడిగే హక్కు కూడా ఉండదు." అని తెలిపారు.ప్రభుత్వ స్పందన అవసరం,ప్రతి గ్రామ పంచాయతీలోనూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు గణనీయంగా ఉన్నారు. వారిని మనుగడ కోసం ప్రభుత్వపరంగా కలసికట్టుగా నిలబడాల్సిన అవసరం ఉన్న వేళ, వారి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.ఇది కేవలం పింఛన్ డిమాండ్ మాత్రమే కాదు... ఇది గౌరవంతో జీవించాలనే హక్కు కోసం పోరాటం" అంటూ పలువురు అభిప్రాయపడ్డారు.

# బాధ్యతలు స్వీకరించిన మంత్రి వాకిటి శ్రీహరి

సన్మానించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
హైదరాబాద్, జూన్ 16 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):



తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో ఇటీవల నియమితులైన మంత్రి వాకిటి శ్రీహరి సోమవారం తన పదవీ బాధ్యతలు అధికారికంగా స్వీకరించారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖల బాధ్యతలను చేపట్టిన ఆయన, ఉదయం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వేదమంత్రోచ్చారణలతో పండితులు మంత్రికి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆయన తనకు కేటాయించిన చాంబర్‌లో మంత్రిత్వ బాధ్యతలను చేపట్టారు.ఈ ప్రత్యేక సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా మంత్రి శ్రీహరిని కలిసి, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఇద్దరి మధ్య స్నేహపూర్వక సంభాషణ జరిగింది. రాష్ట్ర అభివృద్ధి, యువత శ్రేయస్సు దిశగా కలిసి పనిచేసే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:



రాష్ట్రంలో వర్షాల కురుస్తుండడంతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రిలో సరిపడ మందులను నిలువ చేసుకోని సిద్ధంగా ఉండాలని, ప్రజలకు 24 గంటలు వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు.




# మరోసారి ఇంటర్ ఫలితాలలో వాసవి ప్రభంజనం

–స్టేట్ ర్యాంకులతో విజయాడంకా మోగించిన వాసవి విద్యార్థులు
వాసవి కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్
మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:

మరోసారి ఇంటర్ ఫలితాలలో వాసవి రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో విజయడంకా మోగించారు. సోమవారం విడుదల అయిన సప్లమెంటరీ ఫలితాలలో విద్యార్థులు ఇంప్రుమెంట్ పరీక్షలు వ్రాసి స్టేట్ ర్యాంకులలో ఎంపీసీ గ్రూప్ లో 468/470 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకు, 467/470, 467/470 మార్కులతో స్టేట్ లో రెండు, రెండో ర్యాంకులను సాధించిన వాసవి విద్యార్థులు, అలాగే 400 పైచిలుకు మార్కులు సాధించిన విద్యార్థులు 75 మంది ఉన్నట్లు కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మా వాసవి కళాశాల విద్యార్థులు బైపిసిలో 428/440 ఎంఈసి 448/500 సిఇసి లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఇంతటి ఫలితాలకు సహాయ సహకారాలు అందించినటువంటి ఆ ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. స్టేట్ ర్యాంకులతో రంగారెడ్డి జిల్లాలో ఇటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అద్భుతమైన ఫలితాలతో దూసుకెళ్లిన వాసవి రెసిడెన్షియల్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు చైర్మన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ విక్రమ్, కళాశాల అధ్యాపక బృందం సుధాకర్, రవి, సుధాకర్, నిఖిల్, కృష్ణ, శోభ, సుస్మితా, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

మనస్సాక్షి గొంతుక న్యూస్// మదిర ప్రతినిధి మంద అశోక్

చింతకాని మండలంలో గల అనంతసాగర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నియామకంలో భాగంగా మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల హరికృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ మరియు మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగల ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వల్లపు కనకరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అలాగే ఉపాధ్యక్షులుగా వేర్పుల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా వేర్పుల ఉపేందర్ ప్రచార కార్యదర్శి నకరికంటే ఉపేందర్ కార్యదర్శిగా రాయల వంశీ అధికార ప్రతినిధిగా రాయల నాగబాబును మరియు కమిటీ సభ్యులుగా రాయల తిరుపతిరావు వేల్పుల కోటేశ్వరరావు రాయల చందు కన్నెగంటి వీరయ్య రాయల మహేష్ పల్లపు విష్ణు రాయల నాగరాజు రాయల అనిల్ సూరపల్లి భాస్కర్ రాయల నాగరాజు సురపల్లి యాకోబు రాయల అజయ్ రాయల గోపి సూరపల్లి సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.





# నేడు మక్త అంబేద్కర్ నగర్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం

సీసీ రోడ్, డ్రైనేజీ లైన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన
ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ పాల్గొననున్న ప్రారంభోత్సవం
మన సాక్షి గొంతుక /రాజేంద్రనగర్

నియోజకవర్గంలోని మక్త (అంబేద్కర్ నగర్)లో ప్రజల కేడిపి సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సోమవారం (జూన్ 17) ఉదయం 10:30 గంటలకు సీసీ రోడ్, డ్రైనేజీ లైన్ మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్, ఇతర సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. కాలనీవాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ పనులు ప్రజలకు నిత్యవసరాల్లో మరింత సౌలభ్యాన్ని కల్పించనున్నాయి.ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని స్థానిక నాయకత్వం పిలుపునిచ్చింది.



# ఏసీబీ విచారణకు వెళ్లిన కేటీఆర్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏసీబీ విచారణకై వెళ్లిన కేటీఆర్ కు మద్దతుగా ముస్తాబాద్ నుండి స్వచ్ఛందంగా వెళ్లిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొంపెల్లి సురేందర్రావు మండల పార్టీ అధ్యక్షులు కే గోపాల్ రావు సందుపట్ల అంజిరెడ్డి శరత్ రావు విజయ రామారావు కొమ్ము బాలయ్య అక్క రాజు శ్రీనివాస్ విన్నమనేని శ్రీనివాసరావు తన్నీరు గౌతమ్ రావు ఎండి సర్వర్ భాష వెంకట్ నర్సింగ్ రావు దేవయ్య భరత్ శ్రీనివాస్ ఎల్లం పరశురాములు కుంభాల మల్లారెడ్డి

# ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఉచిత ఇంటర్నెట్ సేవలు

## ఆసరా ఫౌండేషన్ చైర్మన్ అరిశనపల్లి పల్లి జగన్ మోహన్ రావు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:నిరుపేద విద్యార్థులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విద్యాబోధన జరగడానికి ఇంటర్నెట్ సేవలు అవసరమని ఆసరా ఫౌండేషన్ చైర్మన్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అరిశనపల్లి జగన్ మోహన్ రావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆసరా ఫౌండేషన్ చైర్మన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అరిశనపల్లి జగన్ మోహన్ రావు సహకారంతో రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, దండుమైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఉచిత ఇంటర్నెట్ సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో విద్యాబోధన జరగడానికి ఇంటర్నెట్ సేవలు అవసరమని, అంతర్జాతీయ స్థాయిలో విద్యనందిస్తున్న పాఠశాలల్లోని విద్యార్థులతో పోటీపడడానికి అంతర్జాల సేవలు అవసరం. పాఠశాలలో డిజిటల్ స్క్రీన్స్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నప్పటికీ, ఇంటర్నెట్ సదుపాయం లేనందున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించి, గ్రామంలోని రెండు పాఠశాలలలో 100 ఎంబిపిఎస్ వేగం కల రౌటర్లను, ప్రతి తరగతి గదికి అలాగే కంప్యూటర్ ల్యాబ్ కి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేశామని, తద్వారా ఉపాధ్యాయులకు ఇంటర్నెట్ వాడుకుంటూ తన అక్షర ఇంటర్నేషనల్ విద్యాసంస్థల్లో ఎలాగైతే ఇంటర్నెట్ సేవలు వినియోగించుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో భోదన జరుగుతుందో అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా జరగాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. కాగా జగన్ మోహన్ రావు తన స్వగ్రామమైన దండుమైలారంలోని ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి వరకు చదివారు. గతంలోనే సుమారు రూ.70 లక్షలతో పాఠశాల పునర్నిర్మాణం చేసి, నేటికి పాఠశాలకు తగిన మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలు ఉచితంగా అందిస్తున్న ఆసరా ఫౌండేషన్ చైర్మన్ అరిశనపల్లి జగన్ మోహన్ రావు కి పాఠశాలల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# కురుమల్ గూడ లో బాలిక మిస్సింగ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: బాలిక మిస్సింగ్ అయిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, కూర్మల్ గూడలోని ఇంద్రా నగర్ కాలనీకి చెందిన కోవటి యశస్వినీ (18), 9వ తరగతి వరకు చదివి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నది. ఆదివారం యశస్విని ఇంట్లో వదిలి, తల్లిదండ్రులు ఫంక్షన్ కి వెళ్ళారు. తిరిగి అర్ధరాత్రి 12.30 గంటలకు వచ్చి చూడగా అమ్మాయి ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అమ్మాయి ఎత్తు: 5 అడుగులు, తెలుపు రంగు, తెలుగు, హింది భాషలు మాట్లాడగలదు. ఆచూకీ తెలిసిన వారు ఆదిభట్ల పోలీసు స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

# రైతు భరోసా విడుదల చేసిన కూడా చైర్మన్ ఈనగాల వెంకటరామిరెడ్డి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 16 హైదరాబాద్ నీరుకుళ్ళ గ్రామంలో రైతు భరోసా విడుదల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూడా చైర్మన్ ఈనగాల వెంకటరామిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు వెన్నెముకగా కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ నీ మాజీ సర్పంచ్ సీనియర్ నేత సంగీత మహేందర్ పిఎసిఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు కోడెపాక కుమార్ కుమారస్వామి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కీత రాజు కిసాన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి యూత్ అధ్యక్షులు శ్రావణ్ రైతులు నాగరాజు న్యాతకానీ ప్రదీప్ పంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

## డీఈఓ కు వినతిపత్రం అందజేసిన టీఎస్ జేయూ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ : జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు.ఈ మేరకు టీఎస్.జేయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భోజయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలా వరకు పేద,మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని వివరించారు.వారి పిల్లల చదువుల కోసం ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు.కాగా డీఈఓ సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరగా అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్ కుమార్,కోశాధికారి కొన్నె ఉపేందర్,కార్యవర్గ సభ్యులు చేల్లోజు నవీన్ కుమార్,ఓంకార్, గన్ను కార్తీక్,ఎండీ అఫ్రోజ్,ప్యాట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇబ్రహీంపట్నంలో మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం తహసిల్దార్ సునితా సూచించారు. చర్ల పటేల్ గూడా, ఉప్పరిగూడ, కర్ణగూడ గ్రామపంచాయతీల, మున్సిపాలిటీలో గల కాల్ప రెవెన్యూలో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# బిజెపి తోనే రాష్ట్రాల అభివృద్ధి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల, సుపరిపాలన, సేవ, పేద సంక్షేమం కోసం తీసుకు వస్తున్న పథకాల గురించి మండల స్థాయి సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి . మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, మిన్నలపురం జలంధర్, యువ మోర్చా మండల అధ్యక్షులు కక్కర్ల గణేష్, మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, జూకంటి గణేష్, పరంధాములు, సీతారాములు, తదితరులు మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.